సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఆదర్శ బిఈడి కాలేజ్ సమీపంలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి ఆవరణంలో నిర్వహించిన సంక్రాంతి పండుగ వేడుకల్లో శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి దుశ్శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ నాసరి సుభాషిణి, నాసరి శ్రీనివాసులు, అర్బన్ కాలనీ సచివాలయం కన్వీనర్లు షేక్ అబ్దుల్ రెహ్మాన్, పోతుగంటి లక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి రాజశేఖర్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి పోతుగంటి బాలయ్య, విశ్వరూపాచారి, కమలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

నరసింహస్వామి తెప్పోత్సవం

విశాలాంధ్ర-సింగరాయకొండ : పాత సింగరాయకొండలో వెలసినదక్షిణ సింహాచలంగా పేర్గాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో పండుగ పర్వదినాల పురస్కరించుకుని గత మూడు రోజులుగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భోగి నాడు గోదాదేవి కల్యాణం నిర్వహించి సంక్రాంతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారిని ఊరేగించి భవనాసి నదిలో తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలమంది భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణలు చేసి పూలతో మండపాలు ఏర్పాటు చేసి కనుల విందుగా స్వామి వారి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు ఆలయ ఈవో కృష్ణవేణి పాలకమండలి సభ్యులు రాజు కోటేశ్వరి, పాపయ్య, ఆది పోగు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన తూర్పు గంగవరం గ్రామంలో విప్రో వారి సంతూర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండుగ రోజు సోమవారం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని బొద్ది కూరపాడు సెంటర్ నుండి మీసేవ కేంద్రం వరకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. అనేకమంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ప్రధాన న్యాయ నిర్ణేతల సమక్షంలో పాల్గొన్న వారిలో అందంగా ముగ్గులు వేసిన వారిలో మొదటి బహుమతిగా 5000 రూపాయలు విలువ గలిగిన మిక్సీ, రెండవ బహుమతిగా 2,500 విలువ చేసే ఐదు లీటర్ల ప్రెషర్ కుక్కర్, తృతీయ బహుమతిగా 1500 రూపాయలు విలువ చేసే 1.5 లీటర్ల కెటిల్, మరో 10 మందికి కన్సోలేషన్ బహుమతులు పంపిణీ చేశారు. దీనితోపాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ సంతూర్ వారి ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గంగవరం కిరాణా అండ్ ఫ్యాన్సీ అసోసియేషన్ వారు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం పోలీస్ స్టేషన్‌లో అగ్నిప్రమాదం

మంటల్లో కాలిపోయిన దస్త్రాలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం పోలీసు స్టేషన్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పలు దస్త్రాలు, ఫర్నీచర్స్ కాలిపోయాయి. ప్రమాదం జరిగిన పోలీస్ స్టేషన్‌ను దర్శి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి సోమవారం తనిఖీ చేసి కాలిపోయిన దస్త్రాలను, ఇతర వస్తువులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. సోమవారం తెల్లవారు జామున 5.20 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా స్టేషన్‌లోని స్టోర్ గదిలో దాచి ఉంచిన పాత దస్త్రాలు కాలిపోయినట్లు తెలిపారు. దట్టమైన పొగ వస్తుండటంతో డ్యూటీలో ఉన్న సెంట్రీ గమనించి తోటి సిబ్బంది సాయంతో నీళ్లతో మంటలను ఆర్పి వేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన కేసులకు సంబంధించి వాడుకలో లేని చాలా సంవత్సరాల కిందటివి దస్త్రాలు ఒక గదిలో పెట్టినట్లు వాటిలో కొన్ని పూర్తిగా మరికొన్ని పాక్షికంగా కాలిపోయినట్లు పేర్కొన్నారు. ముఖ్యమైన దస్త్రాలు, రికార్డులు గదిలో భద్రంగా ఉన్నట్లు వివరించారు. అగ్ని ప్రమాదంలో 15 దస్త్రాలు పూర్తిగా 100 దస్త్రాలు పాక్షికంగా ఎబిడెన్స్ కిట్, స్కానల్ దస్త్రాలు పెట్టుకునే చెక్క రాక్ కాలిపోయాయని తెలిపారు. ఎర్ర చందనం దుంగలలో ఆరు దుంగలు అతి స్వల్పంగా కాలిపోయినట్లు పేర్కొన్నారు. దస్త్రాల వారీగా ఎన్ని దస్త్రాలు పూర్తిగా, ఎన్ని స్వల్పంగా కాలిపోయాయి వంటి వివరాలను తయారు చేసినట్లు చెప్పారు. కాలిపోయిన దస్త్రాలను శుభ్రపరచి స్టేషన్‌లో ఉంచినట్లు వివరించారు. అదే విధంగా నాలుగు నాటు తుపాకులు కూడా దగ్ధమైనట్లు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు సీఐ కె శ్రీనివాసరావు, స్థానిక ఎస్ఐ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుంటా : బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవ సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి.. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు కమిటీ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాసరావు సభ సంచాలకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడు జిల్లాల కోఆర్డినేటర్ ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన బాల్యం మొత్తం ఇక్కడే గడిచిందని గద్దలగుంటతో తనకున్న అనుబంధం విడదీయరానిదని అన్నారు. ఈ ప్రాంతంలో అనేక శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వారం రోజుల్లో రూ.10 లక్షలు రూపాయలతో మహిళా భవన్ శంకుస్థాపన చేయనున్నామని, ఆయన తెలిపారు.. ఈ ప్రాంత వాసుల సమస్యల పరిష్కా రంలో తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. ప్రతి సంవత్సరం గ్రామీణ వాతా వరణ ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడమే కాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. 32 డివిజన్ కార్పొరేటర్ తాడి కృష్ణ లత స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి సహకారంతో గద్దల గుంటలో పూర్తిచేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయనను కమిటీ సభ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సభా కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్య నారాయణ, డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మ కర్తల మండల చైర్మన్ ఈదు పల్లి గురునాథరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, కాపు కళ్యాణ మండప చైర్మన్ టీవీ రంగారావు, రాష్ట్ర విద్యుత్ సంఘ ఉద్యోగ నాయకులు టంగా సాంబశివరావు, కమిటీ సభ్యులు ఈదుపల్లి అంకబాబు, కాటా నాగేశ్వరరావు, ఈదుపల్లి కోటేశ్వరరావు, చిట్టెం వెంకటేశ్వర్లు, తోటకూర చైతన్య, మలిశెట్టి రాజేంద్ర ప్రసాద్, దండే వెంకటేశ్వర్లు, ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు ప్రసంగించారు... ఈ సందర్భంగా చిన్నారులు వేసిన నృత్యాలు సబికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఉత్సాహంగా ముగ్గులు పోటీలు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక కరెంట్ ఆఫీస్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సాహవంతంగా జరిగాయి. మొదటి బహుమతి ఎల్ఈడి టీవీ మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, రెండవ బహుమతి బీరువాను మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మూడో బహుమతిని పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పందిటి హరీష్, నాలుగోవ బహుమతి "డ్రెస్సింగ్ టేబుల్" పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, ఐదవ బహుమతి మిక్సీ పోలేపల్లి వెంకటస్వామి, ఆరవ బహుమతి "వాల్ క్లాక్" సిద్ధవటం తిరుపతయ్యలు అందజేశారు. కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, బి సత్యం, ముబీనా మౌలాలి, ఆర్ఆర్ రఫీ, మద్దిశెట్టి రమాదేవి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని శింగంపల్లి గ్రామంలో పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా గ్రామస్తులు నిర్వహించిన సంక్రాంతి సంబరాల పోటీల్లో శాసన సభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరుగు పందెం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే అన్నా బహుమతులు అందచేశారు. అనంతరం ఆలయ ప్రాణాంగంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బుడత మధుసూదన్ యాదవ్, సర్పంచ్ భాస్కర్ పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

22న అక్కినేని సినీ సంగీత విభావరి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతిని పురస్కరించుకొని 22వ తేదీ అక్కినేని, ఘంటసాల పాటలతో ఏర్పాటుచేసిన సినీ సంగీత విభావరికి సంబంధించిన బ్రోచరును ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆవిష్కరించారు. అక్కినేని కళా పరిషత్ ద్వారా ప్రతి సంవత్సరం అక్కినేని జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రముఖ సినీ నటీనటులను, గాయనీ గాయకులను, దర్శకులను సత్కరిస్తున్న అక్కినేని కళాపరిషత్ నిర్వాహకులను అభినందించారు. పరిషత్ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు సిపిఎం రీడింగ్ రూమ్‌లో నిర్వహించే సినీ సంగీత విభావరిలో నల్లగొండకు చెందిన చిన్న ఘంటసాల బిరుదాంకితులు శ్రీనివాస్ పాల్గొని ఘంటసాల పాటలు అమోఘంగా ఆలపిస్తారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, న్నూరి నాగేశ్వరరావు, అంకబాబు పాల్గొన్నారు.

డీవీ మనోహర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ మాజీ సర్పంచ్ డివి మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆక్సిజన్ సిటీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు విజయవంతమయ్యాయి. మహిళలకు, పురుషులకు, చిన్నారులకు వేరువేరుగా నిర్వహించిన పోటీలకు మంచి స్పందన లభించింది. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో సంప్రదాయబద్ధంగా ఆటల పోటీలను మనోహర్ నిర్వహించడం అభినందనీయమన్నారు.

తెలుగువారి తొలి పండుగ

విశాలాంధ్ర-జెపంగులూరు : తెలుగువారి తొలి పండగ సంక్రాంతిని మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రజలు ఆనంద ఉత్సాహాలతో జరుపుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ దుస్తులు ధరించి ఒకరికొకరు, ఇరుగు పొరుగు వారితో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రమైన పంగులూరులో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మూడు రోజులుగా నిర్వహించారు. మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించారు. అన్నీ పోటీలకు బహుమతులను అందచేశారు. పంగులూరులోని పారిశుధ్య కార్మికులకు రాయిణి విశ్వేశ్వరరావు, రాయిణి రామకృష్ణ దుస్తులను బహుకరించారు.

కోడి పందేల శిబిరాలపై దాడులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో కోడి పందెపు స్థావరాలపై రూరల్ సీఐ రాంబాబు టీం సోమవారం నిర్వహించారు. ఈ దాడుల్లో 8 మంది కోడిపందెపు రాయుళ్లను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 3 కోళ్లు, సుమారు రూ.8200 నగదు ను 3 మోటర్ బైక్లు, 1 ఆటో, సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై ఉయ్యాల హరిబాబు తెలిపారు.

'ముత్తుముల'కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డిని నియోజకవర్గంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయా గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల, గిద్దలూరు, కంభం తెదేపా నేతలు పాల్గొన్నారు.

కలువా వెంకటసుబ్బయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్లపాడు మాజీ సర్పంచ్, వైసీపీ నాయకులు కలువా వెంకటసుబ్బయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు అన్నా రాంబాబు పరామర్శించారు. ఆయన ఒంగోలు లోని సంఘమిత్ర హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు. వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మెరుగైన చికిత్సలు అందించాలని వైద్యలకు సూచించారు.

బాలినేని, వైవీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : మాజీ మంత్రి వర్యులు, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డిని, తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదివారం ఒంగోలులోని స్వగృహంలో కలిసి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా వారికీ శాలువా, పూలగుస్పంతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన అన్నారు. ఈయన వెంట వైసిపి నాయకులు రమణారెడ్డి, ఏలం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మా గుంట శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం తాళ్లూరు మండల వైసీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్పీటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల వైసీపీ నాయకులు గంగిరెడ్డి యల్లమందారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాలినేనికి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : ప్రకాశం జిల్లా వైసిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సోమవారము వెళ్లి సంక్రాంతి, ముక్కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి ప్రకాశం జిల్లాలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా అహల్లాదంగా ఉండాలని బాలినేని తెలిపారని దారపనేని చంద్రశేఖర్ తెలిపారు. బాలినేని శ్రీనివాసులురెడ్డికి కనుమ పండుగ ప్రత్యేక ప్రసాదము ఇచ్చి మకర సంక్రాంతి ముక్కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్సై దంపతుల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన సంగమేశ్వర ఆలయాన్ని ఎస్సై దాసరి రాజారావు దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు ఎస్సై దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ యాత్ర

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు గ్రామానికి చెందిన మేదరమెట్ల గోపాలరావు మనవడు మేదరమెట్ల అనిల్ కుమార్ సైకిల్ యాత్ర ద్వారా పర్యటన చేస్తూ రికార్డులు సృష్టిస్తున్నాడు. వివరాలలోకి వెళితే మేదరమెట్ల అనిల్ కుమార్ పూర్వం గ్రామము ప్రకాశం జిల్లా ముండ్లమూరు కాగా ప్రస్తుతం గుంటూరు జిల్లా లింగంగుంట గ్రామంలో నివాసం ఉంటూ గుంటూరులో ఉంటున్నారు. ఆయన సైకిల్ పై భారతదేశంలో యాత్ర చేస్తూ సొంతం చేసుకుంటున్నాడు. ప్రస్తుతం ఈరోజు సోమవారం గుంటూరు నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి వినుకొండ. కురిచేడు. దర్శి. ముండ్లమూరు. అద్దంకి. రేణింగవరం మీదుగా బైపాస్‌కు చేరుకొని అక్కడనుండి గుంటూరుకు రాత్రి 9 గంటలకు చేరుకుంటానని తెలిపారు. ఈ తరుణంలో విశాలాంధ్ర విలేకరి ముండ్లమూరులో ఆయన పలకరించగా పర్యావరణంపై ప్రజలకు అప్రమత్తం చేసేందుకు సైకిల్ యాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా భారతదేశంలో అనేక ప్రాంతాలలో సైకిల్ యాత్ర చేశానని అనుకున్న లక్ష్యం మేరకు రికార్డులు సాధించాలని తెలిపారు. అందులో2022 నవంబర్ డిసెంబర్ నెలలో కలకత్తా. కన్యాకుమారి 12 మంది సభ్యులు 3700 కిలోమీటర్లు తిరిగి వారిచ్చిన సమయ కంటే ముందే వెళ్లే రికార్డులు సాధించామన్నారు. మరల కలకత్తా. ఢిల్లీ. బాంబే. చెన్నై.6000 కిలోమీటర్లు అనుకున్న సమయం కంటే ముందే వెళ్లి రికార్డు సాధించామన్నారు. మరల అడాక్స్ ఫ్రాన్స్ ఒప్పందంతో ఆపకుండా 1000. 1200 కిలోమీటర్లు 90 గంటల్లో పూర్తి చేయాల్సి ఉండగా అనుకున్న దానికంటే 80 గంటల్లో పూర్తి చేసి రికార్డు సాధించామన్నారు. అదేవిధంగా హైదరాబాద్ టు ఆర్సిల్ 500 కిలోమీటర్లు ఆర్సిల్‌టు హైదరాబాద్ 500 మొత్తం 1000 కిలోమీటర్లు 75 గంటల్లో పూర్తి చేయాల్సి ఉండగా ముందుగానే 72 గంటల్లో పూర్తి చేసి రికార్డు సాధించామన్నారు. మరల ఈరోజు సోమవారం ఉదయం 9 గంటలకు గుంటూరు నుండి బయలుదేరి దర్శి. కురిచేడు. ముండ్లమూరు అద్దంకి. రేణింగవరం మీదుగా బైపాస్ నుండి గుంటూరుకు రాత్రి 9 గంటలకు లక్ష్యాన్ని పెట్టుకొని బయలుదేరి వెళ్లాడు.

వైసీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-పామూరు : వైసీపీ ఆధ్వర్యంలో స్థానిక అంకాలమ్మ వీధులు నిర్వహించిన ముగ్గురు పోటీలు ఉత్సాహవంతంగా మహిళలు పాల్గొని తమ ప్రతిభలను నిరూపించుకున్నారు. ముగ్గులకు న్యాయ నిర్ణేతగా ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక కార్యక్రమంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్, షేక్ ఖాదర్బాషా, గోవిందయ్య, గుర్రం వెంకటేశ్వర్లు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

వైపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలం వై.డి పాడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి మహిళలు, అవ్వా, తాతలను కలుసుకొని వైసీపీ ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలు పడుతున్న బాధలను, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామానికి వచ్చిన ఎరిక్షన్ బాబుకు స్థానిక మహిళలు, ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో ఏ ఒక్కరికి మనశ్శాంతి లేకుండా పోయిందని, సామాన్య ప్రజలతో పాటు రైతులు,కాంట్రాక్టర్లు, వ్యాపా రులు ఎవరూ సంతోషంగా లేరని ఇసుక, పెట్రోలు, డిజిల్, వంట గ్యాస్, వంట నూనె,వరకు అన్నీ ధరలు పెంచేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని,ఇంటి పన్ను,చెత్త పన్నులు, ఎరువుల ధరలు భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో పంటలకు అవసరమైన ఎరువులను కూడా రైతులు పూర్తి స్థాయిలో వాడలేకపోతున్నారని, సారాయి తయారీలో బెల్లం వాడుతున్నారంటూ బెల్లం వ్యాపారం చేసే వ్యాపారుల పై కేసులు పెట్టటం వైసీపీ నియంత పోకడలకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి,గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మా గంగరాజు, చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి జెడ్డా రవి, వైడిపాడు ఎంపీటీసీ ఏరువా పాపిరెడ్డి, దేవరాజుగట్టు ఎంపీటీసీ దండ వెంకటేశ్వరరెడ్డి, బీచెర్లపల్లి సర్పంచి ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల నాయకులు బి.రెడ్డి శ్రీనివాసరెడ్డి, వెన్నా పెద్ద మల్లారెడ్డి, వి.బోడి రెడ్డి,లింగాల అబ్రహం, వెన్న వెంకటరెడ్డి, తోకల ఎల్లయ్య కంచర్ల తిరిపారు, మూడ మంచు కొండ గురవయ్య, తిరుమలరెడ్డి చిన్న వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సత్వర న్యాయం సంతృప్తినిస్తుంది

హైకోర్టు జడ్జి మన్మధరావు

విశాలాంధ్ర - శింగరాయకొండ : కోర్టు లావాదేవీల్లో సత్వరన్యాయం అన్నివర్గాలకు సంతృప్తినిస్తుందని, ఆదిశగానే కోర్టులు పనిచేస్తుంటాయని హైకోర్టు జడ్జి మన్మధరావు పేర్కొన్నారు. తన స్వగ్రామమైన శింగరాయకొండకు వచ్చిన ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తన పదవిలో తాను సంతృప్తిగా ఉన్నానని 2వేల 300 కేసుల పరిష్కారం చూపడం ద్వారా తన వృత్తికి న్యాయం చేశానని భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని శింగరాయకొండ వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ న్యాయ చట్టాల పట్ల ప్రజలందరూ మరింతగా అవగాహన పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే న్యాయస్థానం పని మరింత సులువు అవుతుందన్నారు. శింగరాయకొండలో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఏర్పాటు చేయాలని ప్రజలనుండి అనేక విజ్ఞప్తులు ఉన్నాయని, త్వరలోనే ఆకల నెరవేరే అవకాశం లేకపోలేదన్నారు. కోర్టులలో కేసుల కంటే ప్రజలలో మార్పే అనివార్యమైందన్నారు. ప్రతి విషయాన్ని కోర్టు దాకా తీసుకు రావాల్సిన అవసరం ఉండదని, న్యాయబద్ధంగా పెద్దమనిషి పంచాయతీల ద్వారా అనేక కేసులకు పరిష్కారం లభిస్తుందన్నారు. పేచీల కంటే రాజీలకే కోర్టులు అధికంగా ప్రాధాన్యం ఇస్తాయన్నారు. న్యాయ సలహాలను, చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం పత్రికలు, పత్రికా విలేకరులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రజలకు ఏది అవసరం, ఏది అనవసరం అన్న విషయంలో పత్రికలు నిబద్ధత పాటించాల్సి ఉంటుందని పత్రికలకు సూచించారు. జర్నలిస్టులుగా సమాజ శ్రేయస్సు పట్ల మొదటి ప్రాధాన్యత కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో మచిలీపట్నం న్యాయమూర్తి మద్దిసాని శ్రీనివాసరావు, స్థానిక న్యాయవాది సన్నుబోయిన శ్రీనివాసులు నాయుడు హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రజల రక్షణే జగన్ ధ్యేయం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల రక్షణే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని వైసీపీ జిల్లా కార్యదర్శి రొండా అంజిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేదన్నారు. చంద్రబాబు ప్రచార పిచ్చి కారణంగానే కందుకూరులో 8 మంది, గుంటూరులో ముగ్గురు మృత్యువాత పడ్డారన్నారు. 11 మంది ప్రాణాలు పోవటానికి కారణమైన చంద్రబాబు జీఓ నంబర్ 1ని చీకటి జీఓ అనటం హాస్యాస్పదమన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగన్ 2024 ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రి అవ్వటం ఖాయమన్నారు.

దివ్యాంగులకు అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ అయిన శీనారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కర్నూల్ రోడ్డులో గల శ్రీ సూర్య దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ లో 40 మంది పిల్లలకు నాన్ వెజ్ బోజనం మరియు వారికి నిత్యవసరముల సరుకులు సుహరి ఫౌండేషన్ ఆద్వర్యంలో అందజేయడం జరిగింది. సుహరి ఫౌండేషన్ అదినేత సాధనాల సురేష్ బాబు, బండారుపల్లి రవితేజ, బొడ్డు సురేష్ బాబు, దాసరి శ్రీనివాస్, కళ్యాణి, ఖాదర్ బాషా, కొల్లా ప్రవీణ్, అక్షరం సంచిక ఎడిటర్ సుబ్బారావు, మాల్యాద్రి, షిరిడి శ్రీనివాస్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుట్టుంబ సభ్యులు పాల్గోన్నారు.

గాయపడ్డ వ్యక్తికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డిపి జమాల్‌కు వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి 25 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. స్వయంగా జామాల్ ఇంటికి వెళ్లి సోమవారం నగదును అందించారు. త్వరగా కోలుకోవాలని జమాల్‌కు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రముఖ ఎముకల వైద్యులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు కొత్తపట్నం శ్రీవాణి విద్యానికేతన్ ఆద్వర్యంలో కొత్తపట్నంలోని పల్లె పాలెంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భాగంగా జరిగిన పోటీలను ప్రముఖ జనరల్,ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు డాక్టర్ మహిత ప్రారంభించారు. ఈ సంబరాలలో విద్యార్థులు కోలాహలం గా పాల్గొన్నారు. ఈ పోటీలలో రన్నింగ్, లాంగ్ జంప్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, డ్యాన్స్ పోటీలను నిర్వహించడం జరిగింది.ఇందులో శ్రీరామ్ బాలసంస్కార కేంద్రాల విద్యార్థులు కూడా ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పల్లెపాలెం గ్రామ పెద్దలైన ముగ్గురు కాపులు మరియు సమ్మిడుల భార్యాభర్తల జంటలకు నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపట్నం యస్.ఐ కొక్కిలగడ్డ మధుసూధన్ పాల్గొన్నారు. అనంతరం విజేతలకు మరియు పోటీలలో పాల్గొన్న అందరకీ 150 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ చాపల వంశీ కృష్ణ,డాక్టర్ చాపల శాంత కుమారి, శ్రీవాణి విద్యానికేతన్ కరస్పాండెంట్ చాపల కోటేశ్వరరావు, గ్రామ కాపు సైకం పోతురాజు, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నపు తిరుపతి, రేవు చలపతి వర్మ, శ్రీరామ్ హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, భాషా, మాల్యాద్రి, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల ఉపాధ్యాయులు సైకం అంజలి, సంధ్య శ్రీ, నేలటూరు అనిత, సూపర్‌వైజర్ అక్కంగారి లక్ష్మణ్, అవనిగడ్డ బాలకృష్ణ, కోచ్ రామకృష్ణ, కొక్కిలిగడ్డ నాంచార్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు :
ముండ్లమూరు మండలంలో సంక్రాంతి కనుమ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు సంక్రాంతి పండుగ కనుమ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆటపాటలు. సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలు విశేషంగా పాల్గొని ఆనందోత్సాహాల నడుమ సంతోషంగా గడిపారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో నా ఊరే నా ఇల్లు ముండ్లమూరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ ఆటలు, పరుగు పందెం, క్రికెట్, స్లో బైక్ రేస్, ట్రాక్టర్ ఇంజన్ రివర్స్ పోటీలు ట్రాక్టర్ ట్రక్కు రివర్స్ పోటీలు, ముగ్గుల పోటీలు, చిన్నారులతో డ్యాన్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు. సంక్రాంతి లక్ష్మికు మహిళలు పూజలు చేశారు. పెద్దలపండుగ కావడంతో కొత్త వస్త్రాలు ధరించారు. మహిళలు ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మరోపక్క కొత్త అల్లుళ్ళు కోడలు రాకతో కొత్త కళా సంతరించుకుంది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇంటిళ్లపాది తలంటు స్నానాలు చేసి కొత్త దుస్తులు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగకు రకరకాల పిండి వంటలు తయారు చేసుకొని ఆరగిస్తూ కబుర్లతో ఉత్సాహంగా గడిపారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు.

సంక్రాంతి వేళ ఆనందాల హేల

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం నుండే భక్తులు భక్తిపార్వస్వాన్ని చాటుతూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా వివిధ రకాల పిండి వంటలతో ఇంటిల్లపాది ఆనందోత్సవాలతో గడిపారు. ముఖ్యంగా నాగంబొట్లవారిపాలెం గ్రామంలో సాంప్రదాయ బద్ధంగా నడుస్తున్న ప్రభల ఊరేగింపుతో గ్రామ ఆరాధ్య దేవత కొండమీద కొలువున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వెళ్లి గ్రామాన్ని కాపాడాలని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు యాతం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వేడి కోల హైకోటిరెడ్డి, వేడి కోల యల్లమందారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో దేవాలయానికి తరలి వెళ్లారు. అదే విధంగా గ్రామంలోని మిగతా భక్తులు తమ తమ సాంప్రదాయ రీతిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది. అదేవిధంగా సోమవారం కనుమ పండుగ సందర్భంగా పశువులను భక్తిశ్రద్ధలతో పూజించి కనుమ వేడుకలు నిర్వహించారు.

'బరి' తెగించారు!

విశాలాంధ్ర-భట్టిప్రోలు: సంక్రాంతి సంబ రాల పేరిట అధికార పార్టీ నేతల అండదం డలతో మండలంలోని పల్లెకోనలో గత నాలుగు రోజులుగా యథేచ్ఛగా కోడి పందాలు జరుగుతున్నాయి. బరులను సిద్ధం చేసిన నిర్వాహకులు కోడీ పందాలు నిర్వహించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పందెం రాయుళ్ళ పల్లెకోనకు తరలివస్తున్నారు. లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. బహిరంగంగా మద్యం విక్రయాలు చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడక పోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాన్, సిగిరెట్, కూల్‌డ్రింక్స్ షాపులు, మిఠాయి దుకాణాలు, బిర్యాని పాయింట్లు ఏర్పాటుకు వేలాది రూపాయిలు ధర నిర్ణయించడంతో అమ్మకందార్లు ప్రాంగణంలో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నప్పటికి పట్టించు కునే నాథుడే లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గుండాట, నంబర్ గేమ్, కాయ్ రాజా కాయ్ ఆటల్లో అమాయక యువకులు వేలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. సైకిల్, ద్విచక్రవాహనం, కారు పార్కింగుల దగ్గర నుంచి ఎంట్రీ ఫీజులు పేరిట ప్రజల్ని దోపిడి చేస్తున్నారని బహిరంగంగా విమర్శలు వినిపి స్తున్నాయి. సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు పలువురు పల్లెకోనలో జరుగుతున్న నకోడి పందాలను తిలకించేందుకు తరలివస్తున్నారు. ఫ్లడ్‌లైట్లు వెలుతురులో కూడా కోడి పందాలు జరుగుతూనే ఉన్నాయి.

నేడు బాపట్ల జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత సమావేశం

విశాలాంధ్ర-చీరాల : దేశం అభివృద్ధి చెందాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అభివృద్ధి చేస్తే నేటి పాలకులు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని నేడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చీరాలలో పర్యటిస్తున్నారని, ఆయన నిర్వహించే కార్యకర్తల సమావేశంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, దేవరపల్లి రంగారావులు అన్నారు. చీరాల సాయికృష్ణ రెసిడెన్సీలో కాంగ్రెస్ చీరాల నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు, పట్టణ అధ్యక్షులు బండ్లమూడి విజయ్ కుమార్, పీసిసి మెంబర్ సయ్యద్ అలీం బాబు, రూరల్ అధ్యక్షులు మద్రి శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు బండ్ల శ్రీనివాసరావు, నియోజక వర్గ మహిళాధ్యక్షురాలు కర్ర యాని గ్రేస్,ప్రధాన కార్యదర్శి మాదాల వైష్ణవి, యువ నాయకులు దేవరపల్లి అరవింద్, ప్రచార కమిటీ సభ్యులు దొడ్డ బ్రహ్మానందం, దాసి పీటర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

ఆహ్లాదంగా ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-చీమకుర్తి : సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం చీమకుర్తి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన ముగ్గుల పోటీలలో యువతులు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భద్రావతి భావనాఋషి స్వామి వారి ఆలయ ప్రాంగణం నందు మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలుగా ఎంపికైన వారికి బహుమతులు అందజేశారు. అలాగే చీమకుర్తి లోని గాంధీనగర్ ప్రాంతం నందు మారం వెంకారెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు, యువతులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వై ఎస్ ఆర్ పార్టీ నాయకులు ఏ ఎం సి మాజీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి మాట్లాడుతూ సంప్రదాయంగా జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి పండుగని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో మహిళలు వేసిన అనేక రకాల ముగ్గులను ఆయన పరిశీలించారు. మహిళా న్యాయ నిర్ణేతలు మహిళలు యువతులు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. విజేతలుగా ఎంపికైన మహిళలకు మారం వెంకారెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలలో పాల్గొన్న 56 మంది మహిళలకు చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటేశ్వర రెడ్డి రామకృష్ణారెడ్డి హరికథా కళాకారుడు నారాయణ చిరంజీవి, చుంచు సుబ్బయ్య, కోట రాములు, కోట కిషోర్, గుండా రమేష్, శీలం శ్రీనివాసరావు, చుంచు శ్రీనివాసరావు, విస్తర్ల శంకర్, బాబురావు పాల్గొన్నారు.

ఇంటింటా వెలిసిన రంగురంగుల రంగవల్లులు

విశాలాంధ్ర-మర్రిపూడి : సంక్రాంతి పండుగ సందర్భంగా మర్రిపూడి మండలంలో అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలను ఆనందోత్సవాలతో చేసుకున్నారు. తెలుగువారి తొలి పండుగ రైతుల పండుగ అయిన సంక్రాంతిని ప్రజలు ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు. శనివారం వేకు జావన భోగి మంటలు వేసుకున్నారు. ఆదివారనాడు ప్రతి ఇంట్లోని మహిళలు ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. అనంతరం సాంప్రదాయ దుస్తులతో, పిండివంటలు, బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలు కూడా నిర్వహించారు. సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

ట్రీ ఫౌండేషన్ ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-చీరాల : చెన్నైకి చెందిన ట్రీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో రామాపురం లో రామాలయం వద్ద మహిళలకి సోమవారం పర్యావరణ పరిరక్షణ ,జీవ వైవిధ్యం నేపథ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటిఐదు స్థానాల్లో నిలిచిన వారికి నగదు పురస్కారాన్ని, పాల్గొన్న అందరికీ ప్రోత్సాహకాలు అందజేశారు. జీవ వైవిధ్యం ని ప్రతిబింబించే చక్కటి ముగ్గుల తో మహిళలు తమ కళ ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ బాపట్ల జిల్లా కో ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, ట్రీ ఫౌండేషన్ మూడు జిల్లాల సమన్వయ కర్త శవనం చంద్రారెడ్డి, గ్రామ కాపు ఆవల శ్రీను,ట్రీ ఫౌండేషన్ కార్యకర్తలు లక్ష్మయ్య, జాలయ్య, జయరావు పాల్గొన్నారు.

సామూహిక గోపూజ

విశాలాంధ్ర-చీరాల : కనుమ పండుగ పురస్కరించుకుని సోమవారం చీరాల నల్ల గాంధీ బొమ్మ వద్ద గల శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి మందిరము వద్ద సామూహిక గోపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వామీజీ శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి వారు విచ్చేసి ఆవులకు తొలి గోపూజ నిర్వహించారు. తదుపరి వచ్చిన భక్తులు గోవులను పూజ చేసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో యాభై గోవులు పాల్గొనగా వచ్చిన గోవులకు దాన సమర్పించి గోవు యజమానులకు పాల గిన్నెలు బహుమతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మమ్మ కమిటీ శంకర్రావు, చింతా రమేష్ బాబు,వాసుబాబు కొమ్మనబోయి లక్ష్మణరావు, చందనం రాము,ఆశ్రమ మేనేజరు నారాయణ, సురేష్, క్షీరపురి హిందూ ధర్మ పరిషత్ అధ్యక్షులు బుర్ర రాము, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి ఆటలు దోహదం

విశాలాంధ్ర-మార్టూరు : నేటి యాంత్రిక సమాజంలో ప్రతి మనిషి నిత్యము ఏదో పనిలో నిమగ్నమై ఉన్న వారికి ఆటలు, పాటలు ద్వారా వారిలో మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి అని న్యూస్ రీడర్ దిన పత్రిక ఎడిటర్ యడవల్లి సురేష్ బాబు అన్నారు. వీటి ద్వారా ఐక్యమత్యం సాధిస్తామని పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కొలలపూడిలో హిందూ గౌడ యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి గాలి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువత గ్రామస్తులు అందరిని ఒకచోట చేర్చి, వారిలో ఆనందం చేకూర్చడానికి కృషి చేసిన కమిటీని గ్రామ సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ అభినందించారు. గెలుపు ఓటములు బేధం లేకుండా గ్రామస్తులందరిని నవ్వుతూ ఈ ఆటలు జరగటం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి,రవీంద్ర, శ్రీకాంత్, వెంకట్రావు, సత్యన్నారాయణ, కోటేశ్వరరావు, పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

క్రీడలతో మానసిక వికాసం

విశాలాంధ్ర-కనిగిరి : క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని తాలూరు ఉపసర్పంచ్ మూలే మాలకొండారెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా తాళ్లూరు గ్రామంలో నిర్వహించిన వాలి బాల్, స్టేర్ బోర్డు క్రికెట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్విహించడం జరిగింది. వాలి బాల్ గేమ్ విజేతలకు తాళ్లూరు గ్రామ ఉప సర్పంచ్ మూలే మాలకొండ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక స్థైర్యం పెంపొందుతుంది అని మానసిక రుగ్మతల నుండి బయట పడవచ్చు అని అన్నారు. అనంతరం షేక్ సన్నీ మాట్లాడుతూ క్రీడలు నిర్వహించి సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం మరియు యువతకు ఏటువంటి సహాయ సహకారాలు అదించే విషయంలో మూలే మాలకొండారెడ్డి ముందు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మూలే పోలిరెడ్డి, బండి బాబు, కృష్ణారెడ్డి, ఏసురెడ్డి, సురేష్, శ్రీకాంత్, జనార్ధన్, నాగిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్వామా పీడీ సీనా రెడ్డికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-తాళ్లూరు : డ్వామా పిడి సీనా రెడ్డికి తాళ్లూరు మండల పలువురు నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ప్రాజెక్టు డైరెక్టర్ సీనా రెడ్డి ఇంటి వద్ద కలసి బొకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల వైసీపీ నాయకులు గంగిరెడ్డి యల్లమందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో డీఎస్పీ, ఎస్ఐ

విశాలాంధ్ర-తాళ్లూరు : సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగక్షేత్రంలో భక్తుల కోలాహలం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో అమ్మవారి మొక్కలు తీర్చుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శి డిఎస్పి నారాయణస్వామిరెడ్డి తమ కుటుంబ సమేతంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్‌రెడ్డి, దేవాలయ ట్రస్ట్ కమిటీ ఛైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు, డి.ఎస్.పి నారాయణస్వామిరెడ్డి దంపతులను, స్థానిక ఎస్సై బి నరసింహారావును శాలువాలు కప్పి సాంప్రదాయ బద్ధంగా దేవాలయంలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దేవాలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు గురించి వారు ఆరా తీశారు. దేవాలయ నిర్వహణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. 1245 దర్శనం టికెట్లు, 14 వాహన పూజలు జరిగాయని, అమ్మవారికి భక్తులు 5 చీరలు, 13645 రూపాయల విరాళాలు అందించారని, సంక్రాంతి పర్వదినం ఒక్కరోజు 26,795 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు దేవదానం, యల్లమందారెడ్డి, దేవాదాయ శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కోడి పందేల శిబిరాలపై దాడులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద్ద ఇర్లపాడు ఎస్సీ కాలనీలో ఆదివారం బట్టుపల్లి గ్రామ శివారులో సోమవారం కోడి పందేల శిబిరాలపై స్థానిక ఎస్సై ఏ.నాగేశ్వరరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పెద ఇర్లపాడు ఎస్సీ కాలనీ బొట్టుపల్లి గ్రామ శివారులలో కోడి పందేలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి పెద ఇర్లపాడు ఎస్సీ కాలనీలో ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 56900 రూపాయలు నగదు 4 కోళ్లను నాలుగు కత్తులను నాలుగు బైకులను బొట్టుపల్లి గ్రామ శివారులలో కోడి పందేలు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ 2280 నగదు ఒక కోడిని స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశామని తెలియజేశారు. మండలంలో పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

ప్రతి మనిషి జీవితానికి దగ్గరగా ఉండేదే నాటిక

విశాలాంధ్ర-యద్దనపూడి : ప్రతి మనిషి జీవితానికి దగ్గరగా ఉండేదే నాటక అని శ్రీకారం రోటరీ కళాపరిషత్ కన్వీనర్ జెవి మోహన్‌రావు అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో కళా పరిషత్ అధ్యక్షులు గుదే పాండురంగారావు గుదే తారక రామారావు బ్రదర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలో భాగంగా ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలకు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రోటరీ జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, రంగస్థలం సినీ నటులు ఎం సురేష్‌బాబు, గోరంట్ల రవికుమార్, ముద్దన రాఘవయ్య చౌదరి, జవ్వాది గంగాధర్ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ కళా రంగం పట్ల ఎన్టీఆర్‌కు ఎవరు సాటిరారని, ప్రపంచవ్యాప్తంగా కళారంగానికి గుర్తింపు తెచ్చిన మహానుభావుడని అన్నారు. గ్రామాలలో పరిషత్తులను పెంపొందించాలని సందేశాత్మక నాటికలు ప్రదర్శన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి మనిషి జీవితానికి దగ్గరగా ఉండేదే నాటక రంగం, నాటికలకు పిల్లలను తీసుకురావడం పట్ల వారికి కళా రంగంపై అవగాహన కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాటక రంగంపై సామాజిక చైతన్యం తీసుకురావాలని తెలిపారు. అనంతరం అందని ఆకాశం, ఆడపిల్ల అతిక్రమం జీవిత సుఖాలను భగ్న పరుస్తుంది. జీవితమంతా వెంటాడుతుంది. అనే సందేశం తో సాగిన అందని ఆకాశం ప్రేక్షకులను కంటతడి పెట్టించింది. చీకటి పువ్వు, గమ్యస్థానాల వైపు, నాన్ననేనోచ్చేస్తా, నాటికల ప్రదర్శన ప్రేక్షకులను ఎంతో ఆలోచింపజేసాయి. గ్రామములోనీ మహి ళలు ఎంతో ఉత్సాహంగా నాటికలను తిలకించేందుకు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళా సాంబ శివరావు, ఈశ్వర ప్రసాద్, గుదే హరిప్రసాదరావు,గుదే వెంకట సుబ్బారావు గుదే శ్రీనివాసరావు కొరటాల వంశీకృష్ణ మండవ సుబ్బారావు , మద్దినేని జయరామకృష్ణ, రావి శ్రీని వాసరావు, మండవ శ్రీనివాసరావు పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-పీసీపల్లి : హిందువులకు ఏడాదిలో మొదటిగా వచ్చే సంక్రాంతి పెద్ద కనుమ పండగలను మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు వేడుకగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వేకువజామునే లేచి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులను అందంగా తీర్చిదిద్దారు. పెద్ద పండగ రోజైనా గురువారం సాంప్రదాయబద్ధంగా ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి అందంగా రంగులను అలంకరించారు. నూతన వస్త్రాలు ధరించి పాల పొంగళ్ళు పొంగించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల్లో వ్యాపార పనుల నిమిత్తం ఉంటున్నవారు సంక్రాంతి పండుగ సందర్భంగా వారివారి స్వగ్రామాలకు రావడంతో గ్రామాలు బంధువుల రాకతో కళకళలాడాయి. పలు ప్రాంతాల్లో తెలుగు సాంప్రదాయాన్ని పాటిస్తూ పలువురు పురుషులు పంచకట్టు కండువాలు ధరించగా, మహిళలు చిన్నారులు నూతన పట్టు వస్త్రాలు ధరించి సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. శుక్రవారం కనుమ పండుగ సందర్భంగా పలువురు గోవులకు పూజలు నిర్వహించి ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సుఖంగా జీవించాలని మొక్కుకున్నారు. పండుగ సందర్భంగా వివిధ గ్రామాలలో రకరకల ఆటలు పోటీలు ముగ్గులు పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు.